# ఆధునిక భారత నిర్మాణ శిల్పి రాజీవ్ గాంధీ.

**వనపర్తిలో మాజీ ప్రధానికి ఘన నివాళులు**

**రాజీవ్ ఆశయ సాధనకు కృషి చేయాలి..**

**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ.**

**వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి.**



వనపర్తి బ్యూరో మే 21 (వార్త నిర్భయం)

మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూభారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆధునిక భారత నిర్మాణ శిల్పి, యువతకు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం అందరూ కృషి చేయాలని సూచించారు.దేశాన్ని సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లడంలో రాజీవ్ గాంధీ పాత్ర కీలకమని, కంప్యూటర్ విప్లవానికి నాంది పలికి, సమాచార సాంకేతికత అభివృద్ధికి బాటలు వేసిన మహానేతగా ఆయన చిరస్మరణీయులని ప్రశంసించారు.గ్రామీణాభివృద్ధి, విద్య, యువత సాధికారత, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. యువ భారతానికి కొత్త దిశను చూపిస్తూ దేశ అభివృద్ధి కోసం ఆధునిక ఆలోచనలతో ముందుకు సాగిన దూరదృష్టి గల నాయకుడని, ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, చూపిన మార్గంలో నడుస్తూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమకొండ లో వినూత్న మిస్టింగ్ బస్ స్టాప్‌లు ప్రారంభం

**ఎండల నుంచి ఉపశమనం కోసం జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక చర్య**



హనుమకొండ ప్రతినిధి మే 21 ( వార్త నిర్భయం )

ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో నగర ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినూత్న మిస్టింగ్ వాటర్ బస్ స్టాప్‌లను నాయిని రాజేందర్ రెడ్డి మరియు చాహత్ బాజ్ పాయ్ ప్రారంభించారు.హనుమకొండ ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రి ఆవరణతో పాటు పబ్లిక్ గార్డెన్స్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ మిస్టింగ్ బస్ స్టాప్‌లను వారు పరిశీలించారు. వేసవి వేడిని తగ్గిస్తూ ప్రజా రవాణా ప్రయాణికులకు తాత్కాలిక శీతల వాతావరణాన్ని కల్పించేందుకు ఈ ప్రత్యేక వ్యవస్థలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం, వరంగల్, కరీంనగర్ నగరాలు ప్రాంతీయ వాణిజ్య, వ్యాపార, సేవా కేంద్రాలుగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ మరియు ఉపనగర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు ఈ నగరాలకు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. వీరిలో అధిక శాతం మంది ప్రజా రవాణాపైనే ఆధారపడుతున్నారని చెప్పారు.ఉద్యోగాలు, విద్య, వైద్య సేవల కోసం బస్ సర్వీసులను వినియోగించే ప్రజలు బస్ స్టాప్‌ల వద్ద తీవ్ర ఎండలో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మిస్టింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అధిక పీడన నాజిల్స్ ద్వారా విడుదలయ్యే సూక్ష్మ నీటి బిందువులు గాలిలో ఆవిరైపోతూ పరిసర ప్రాంత ఉష్ణోగ్రతను 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గించే సామర్థ్యం కలిగి ఉంటాయని వివరించారు.ప్రయాణికులకు చల్లని వాతావరణాన్ని అందించి సౌకర్యవంతమైన అనుభూతిని కల్పించడమే ఈ మిస్టింగ్ బస్ స్టాప్‌ల ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, నాయకులు బిన్నీ' లక్ష్మణ్, తోట పవన్, మనోహర్, ఉద్యానవన అధికారి రమేష్, ఈఈ రవి కుమార్, డీఈ రాజ్ కుమార్, ఏఈ హరి తదితరులు పాల్గొన్నారు,,

# ఘనంగా ప్రారంభమైన సరస్వతి నది అంత్య పుష్కరాలు





వరంగల్ ప్రతినిధి మే 21 (వార్త నిర్భయం) సరస్వతి నది అంత్య పుష్కరాలు నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వద్ద అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. పుష్కరాల తొలి రోజు ఉదయం 5:43 గంటలకు పవిత్ర త్రివేణి సంగమంలో తొలి పుష్కర స్నానం నిర్వహించబడింది. ఈ పవిత్ర పుష్కర స్నానాన్ని కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వాములవారు, రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆచరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సమృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.సరస్వతి నది అంత్య పుష్కరాలు భారతీయ సనాతన ధర్మ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని మంత్రి శ్రీమతి కొండా సురేఖ పేర్కొన్నారు. ఈ మహా పుణ్య కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంతో పాటు పలు రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుండటంతో ప్రభుత్వం తరఫున అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ విస్తృ ర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్నాన ఘాట్లు, తాగునీటి సౌకర్యాలు, వైద్య శిబిరాలు, పారిశుధ్య నిర్వహణ, భద్రతా చర్యలు, ప్రత్యేక క్యూ లైన్లు, విశ్రాంతి కేంద్రాలు, పార్కింగ్, అన్నప్రసాద వితరణ వంటి అన్ని ఏర్పాట్లు సమకూర్చినట్లు మంత్రి వెల్లడించారు. దేవాదాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తూ భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నారని తెలిపారు.పుష్కరాల సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని పుణ్యస్నానాలు ఆచరిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ పవిత్ర పుష్కరాల్లో పాల్గొనే ప్రతి భక్తుడికి సరస్వతి దేవి అనుగ్రహం లభించాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సమృద్ధులతో ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

# ఎస్పీ కార్యాలయ మైదానంలో హుషారుగా క్రికెట్ టోర్నీ.

**పోలీస్ జట్టు విజేత, ఉపాధ్యాయుల జట్టు రన్నరప్.**

**క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదం: చిన్నారెడ్డి.**

**కలెక్టర్, అదనపు ఎస్పీ స్వయంగా బరిలోకి.**





వనపర్తి బ్యూరో మే 21 (వార్త నిర్భయం) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక క్రీడా వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయ మైదానంలో గురువారం క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా జరిగింది.పోలీసు, రెవెన్యూ, ప్రెస్ మీడియా, ఉపాధ్యాయుల జట్లు పోటీపడగా, హోరాహోరీగా సాగిన ఫైనల్లో పోలీసు జట్టు విజేతగా నిలిచింది. ఉపాధ్యాయుల జట్టు రన్నరప్‌గా నిలిచింది.రెవెన్యూ జట్టు తరపున కలెక్టర్ ఆదర్శ్ సురభి స్వయంగా బ్యాట్ పట్టి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అదనపు ఎస్పీ రాజేష్ మీనా పోలీసు జట్టుకు నాయకత్వం వహించి అర్ధశతకం సాధించారు. జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మ్యాచ్‌ను వీక్షించి క్రీడాకారులను అభినందించారువిజేతలు, రన్నరప్ జట్లకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీత రెడ్డి చేతుల మీదుగా ట్రోఫీలు అందజేశారు.డా. జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందిస్తాయి. యువత క్రీడలను అలవాటు చేసుకోవాలి. ఎమ్మెల్యే మేఘారెడ్డి. మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తోంది. మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యం. శారీరక దారుఢ్యం క్రీడల ద్వారానే సాధ్యం. డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలి. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, రెవెన్యూ, పోలీస్, ప్రెస్ మీడియా, విద్యాశాఖ అధికారులు, జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి కాంగ్రెస్ నేతల నివాళులు





వరంగల్, ప్రతినిధి మే 21 (వార్త నిర్భయం) మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా వరంగల్ ఎంజీఎం చౌరస్తాలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మహమ్మద్ ఆయూబ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ పాల్గొని పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ ఆధునీకరణకు విశేష కృషి చేశారని కొనియాడారు. యువతకు సాంకేతిక విప్లవాన్ని చేరువ చేసి, సమాచార సాంకేతిక రంగానికి బలమైన పునాది వేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు.గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, టెక్నాలజీ విస్తరణలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, దేశ సమగ్రాభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గంలోనే పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

## రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే నాయిని



మాజీ ప్రధాని భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ డీసీసీ భవన్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ ఆధునీకరణకు, యువతకు సాంకేతిక విప్లవాన్ని అందించడంలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గ్రామీణాభివృద్ధి, సమాచార సాంకేతిక రంగాలకు బలమైన పునాది వేసిన దూరదృష్టి నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశ సమగ్రాభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి , డీసీసీ అధ్యక్షుడు అయూబ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఎంజీఎం కూడలి వద్ద ఉన్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై రాజీవ్ గాంధీకి ఘన నివాళులు సమర్పించారు.

# మహిళా శక్తితోనే రాజ్యాధికారం సాధ్యం!

**తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి భారీగా చేరికలు**

**కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

**పేదల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాం.**

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**



మేడ్చల్ మల్కాజ్‌గిరి.మే 21 (వార్త నిర్భయం)

తెలంగాణలో పేదలకు జరుగుతున్న అన్యాయాలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు.గురువారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా నుండి పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు పనగట్ల చక్రపాణి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన మహిళలు, ముఖ్య కార్యకర్తలు భారీ సంఖ్యలో టీఆర్‌పీ పార్టీలో చేరారు. వారికి మల్లన్న కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ సమాజంలోనైనా మహిళలు మేల్కొన్నప్పుడే అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని, మహిళా సైనికురాళ్లతోనే తెలంగాణలో రాజ్యాధికారం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. పేదలు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న తమ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావడం బలాన్నిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో మహిళా శక్తితోనే పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.బంధారపు నర్సయ్య గౌడ్, పనగట్ల చక్రపాణి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు, సామాన్యులకు ఎక్కడ అన్యాయం జరిగినా అండగా నిలబడే నాయకుడు తీన్మార్ మల్లన్న అని కొనియాడారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి మహిళా జిల్లా అధ్యక్షురాలు నీరుడి శాలిని, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు జాలిగేకు సౌభాగ్య, మహిళా జిల్లా కార్యదర్శి చందం వనజ, పార్టీలో చేరిన మహిళా నాయకురాళ్లు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

